RNI-TELTEL/2017/72695
2 జూన్ 2023
శుభ
# తెలంగాణ
శుక్రవారం | మేడ్చల్
సంపుటి : 6, సంచిక :87
ఎడిటర్: ఎన్ సీ శేఖర్
వెల: 4 రూ/.
Website: www.subhatelangana.in
Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## కార్మికులకు 4.9 శాతం డీఏ.. జూన్ నెలతో కలిసి చెల్లింపు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** :టీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మరో డీఏ ఇవ్వాలని టీఎస్ ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. జూన్ నెల వేతనంతో కలిపి డీఏ చెల్లించనుంది. ఈ మేరకు టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్, చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ప్రకటించారు. జులై 2022 లో ఇవ్వాల్సిన 4.9 శాతం డీఏను మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. జూన్ నెల కలిపి ఈ డీఏ ఉద్యోగుల ఖాతాలో వేయనున్నట్లు

వివరాలు 2లో..

### అక్రమ ఆయుధాలను అప్పగించండి..
## లేదంటే కఠిన చర్యలు తప్పవు

మణిపూర్ లో అమిత్ షా హెచ్చరికలు

మణిపూర్ ఘర్షణలపై హైకోర్టు మాజీ జడ్జి నేతృత్వంలోని కమిటీ విచారణ జరుపుతుందన్న అమిత్ షా

హింసకు సంబంధించిన ఆరు కేసులను సీబీఐ దర్యాప్తు చేస్తుందని వెల్లడి

రేపటి నుంచి కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభమవుతుందని ప్రకటన





**హైదరాబాద్(శుభ తెలంగాణ):** దాదాపు నెల రోజులుగా రెండు వర్గాల మధ్య ఘర్షణలు, అల్లర్లతో ఈశాన్య రాష్ట్రం మణిపూర్ అట్టుడికిపోతోంది. గొడవలు సద్దుమణిగాయని భావించే లోపు.. గత ఆదివారం మళ్లీ పరిస్థితి అదుపుతప్పింది. ఈ నేపథ్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. మణిపూర్ వెళ్లారు. గత సోమవారం రాత్రి నుంచి ఆయన అక్కడే మకాం వేశారు. ఆయుధాలను అక్రమంగా తమ వద్ద

వివరాలు 2లో..

## మే నెలలో 12 శాతం పెరిగిన జీఎస్టీ వసూళ్లు

- ఈ ఏడాది మే నెలలో రూ.1.57 లక్షల కోట్ల జీఎస్టీ
- 2022 మే నెలలో రూ.1.41 లక్షల కోట్ల జీఎస్టీ
- తాజా జీఎస్టీ వివరాలు వెల్లడించిన కేంద్రం

వివరాలు 2లో..




### ద్వితీయ శ్రేణి పౌరులుగా మారతామనే
## భయంతో ముస్లిలు ఓటు వేస్తున్నారు



- ద్వేషపూరిత ఎజెండాను బీజేపీ ప్రచారం చేస్తోందన్న అసదుద్దీన్ ఒవైసీ
- బీజేపీ ఎంచుకున్న 'హిందుత్వ ఎజెండా' ఆ పార్టీకి లాభాలు తెచ్చిపెడుతోందని వెల్లడి
- ఇస్లాం ఎన్నటికీ ప్రమాదంలో పడబోదని, దేశమే ప్రమాదంలో ఉందని వ్యాఖ్య

వివరాలు 2లో..

# రాష్ట్రంలో బీజేపీ లేదు.. కాంగ్రెస్ మాకు పోటీనే కాదు

రాష్ట్రంలో బీజేపీ లేదు.. కాంగ్రెస్ మాకు పోటీనే కాదు

బాగా పన్జేసినోళ్లకే టికెట్లు ఇస్తం: కేటీఆర్

రూల్స్ ప్రకారమే ఓఆర్ఆర్ టెండర్

అసదుద్దీన్‌ది ద్వంద్వ వైఖరి

దమ్ముంటే సీఎం అభ్యర్థులను ప్రకటించాలని బీజేపీ, కాంగ్రెస్‌కు సవాల్

వివరాలు 2లో..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలో అసలు బీజేపీనే లేదని, కాంగ్రెస్‌కు తమతో పోటీ పడేంత స్థాయి లేదని మంత్రి కేటీఆర్ కామెంట్ చేశారు. "మళ్లీ మేమే గెలుస్తం. ఈసారి మా పార్టీకి 90 నుంచి 100 సీట్లు వస్తాయి. కేసీఆరే మరోసారి సీఎం అవుతారు" అని ధీమా వ్యక్తం చేశారు. దమ్ముంటే సీఎం అభ్యర్థులను ప్రకటించాలని బీజేపీ, కాంగ్రెస్ కు సవాల్ విసిరారు. గురువారం హైదరాబాద్ లో మీడియాతో కేటీఆర్ చిట్ చాట్ చేశారు. ఈసారి సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో బాగా పన్జేసినోళ్లకే టికెట్లు దక్కుతాయని ఆయన చెప్పారు. "వెనుకబడిన ఎమ్మెల్యేలు తమ పనితీరు మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉందని సీఎం కేసీఆర్ భావిస్తున్నారు. ఎన్నికలకు ఇంకో ఆర్నెళ్లు ఉన్నందున వీళ్ల టికెట్ల విషయంలో ఇప్పుడే ఏమీ చెప్పలేం" అని అన్నారు. దేశంలో ఆ రెండే పార్టీలు ఉన్నాయా? ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. "తెలంగాణలో మైనార్టీల కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలు బాగున్నాయని ఇతర రాష్ట్రాలకు వెళ్లి పొగిడిన అసదుద్దీన్.. ఇక్కడికొచ్చి విమర్శలు చేస్తున్నారు. ఆయన ఎక్కడ మాట్లాడింది కరెక్టో.. ముందు ఆయన తెలుసుకోవాలి" అని అన్నారు. "ప్రజలు మతం ప్రాతిపదికన

## బంగారు తెలంగాణ కాలె.. బంగారు కుటుంబాలయినయ్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ ఒక కుటుంబం చేతిలో బానిసగా మారిందన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. గోల్కొండ కోట కోటలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాలను ప్రారంభించిన కిషన్ రెడ్డి. రాష్ట్రంలో అన్ని రంగాల్లో అవినీతి పెరిపోయిందన్నా. ప్రజలు ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. తెలంగాణ దగా పడ్డ తెలంగాణగా మారిపోయిందన్నారు. ఎక్కడ చూసినా ల్యాండ్ మాఫియా, లిక్కర్ మాఫియా, ధరణి మాఫియా,సాండ్ మాఫియా, దళితబంధులో మాఫియా, కాంట్రాక్టుల్లో మాఫియా, ఎక్కడ చూసినా మాఫియానే అని ఆరోపించారు. భూ దందా కోసమే 111జీవో రద్దు చేశారని ఆరోపించారు. బంగారు తెలంగాణ కాలే కానీ..బంగారు కుటుంబాలు అయ్యాయని అన్నారు. రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందన్నారు. అప్పుల కోసమా తెలంగాణ తెచ్చుకుందని ప్రశ్నించారు కిషన్ రెడ్డి. అప్పులు చేసి వేల కోట్ల అవినీతికి

వివరాలు 2లో..

### టీఎస్‌పీఎస్సీ క్వశ్చన్ పేపర్ల లీకేజీ వ్యవహారంలో
## కొత్త కోణం




- ఏఈఈ, డీఈవో పరీక్షలకు డీఈ రమేశ్ మాస్టర్ స్కెచ్
- ఆరుగురి అరెస్టు.. కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్న సిట్
- పరీక్ష మొదలైన 10 నిమిషాల్లోనే వాట్సాప్‌కు క్వశ్చన్ పేపర్
- ఇన్విజిలేటర్‌తో ముందే డీల్ చాట్ జీపీటీతో ఏడుగురు అభ్యర్థులకు జవాబులు
- టెక్నికల్ సమస్య కారణంగా ఇద్దరికి అందని ఆన్సర్లు

వివరాలు 2లో..

## మున్సిపల్ నిధులు పక్కదారి

పాలకులు, ఆఫీసర్ల ఇష్టారాజ్యం

కలెక్టర్‌పేరు చెప్పి నిధుల మళ్లింపు

పట్టణ సమస్యలు గాలికి..

తమకు నిధులేవని ప్రశ్నిస్తున్న కౌన్సిలర్లు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కొత్తగూడెం మున్సిపా లిటీ నిధులు పక్కదారి పడుతున్నాయి. పట్టణ పరిధిలోని సమస్యలపై ఖర్చు చేయాల్సిన ఆఫీసర్లు, పాలకులు ఇతర శాఖలకు కేటాయిస్తున్నారు. కలెక్టర్ చెప్పారంటూ నిధులను మళ్లిస్తున్నారు. పట్టణంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయిం చాలని సంబంధిత వార్డుల కౌన్సిలర్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు

వివరాలు 2లో..




### ఒవైసీ కళ్లలో ఆనందం చూడ్డానికే
## కేసీఆర్ సచివాలయాన్ని తాజ్ మహల్ లాగా కట్టించారు



- నూతన సచివాలయం నిర్మించిన తెలంగాణ ప్రభుత్వం
- ఇటీవల ప్రారంభించిన సీఎం కేసీఆర్
- కొత్త సెక్రటేరియట్ నిర్మాణ శైలిపై బండి సంజయ్ విమర్శలు

వివరాలు 2లో..



## అమెరికాలో వ్యాపిస్తున్న హెచ్ఎంపీవీ వైరస్..

అన్ని వయసుల వారికి సోకుతున్న హెచ్ఎంపీవీ వైరస్

యూఎస్ లో అన్ని ప్రాంతాల్లో విస్తరిస్తున్న వైరస్

దగ్గు, జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు

వివరాలు 2లో..

## మద్యం పాలసీ మంచిదే అయితే ఎందుకు రద్దు చేశారు?

మనీశ్ సిసోడియాకు హైకోర్టు ప్రశ్న

తమ ప్రశ్నకు సరైన సమాధానంతో రావాలని సిసోడియా తరఫు లాయర్ కు ఆదేశం


గతంలోను ఇదే ప్రశ్న సంధించిన హైకోర్టు

ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతించనందునే పాలసీ వెనక్కి తీసుకున్నట్లు వెల్లడి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో హైకోర్టు కీలక ప్రశ్న లు వేసింది. కొత్త మద్యం పాలసీ మంచిదే అయితే దానిని ఎందుకు వెనక్కి తీసుకోవాల్సి వచ్చిందో చెప్పాలని మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాను ఢిల్లీ హైకోర్టు ప్రశ్నించింది. ఈ ప్రశ్నకు సరైన సమాధానంతో తమ ముందుకు రావాలని ఆదేశించింది.

వివరాలు 2లో..



RNI-TELTEL/2017/72695

# అక్రమ ఆయుధాలను అప్పగించండి..
# లేదంటే కఠిన చర్యలు తప్పవు

- మొదటి పేజి తరువాయి

ఉంచుకున్న వాళ్లు వెంటనే తమకు అప్పగించాలని అమిత్ షా అన్నారు. లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మణిపూర్‌లో చెలరేగిన ఘర్షణలను హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలోని కమిటీ విచారణ జరుపుతుందని వెల్లడించారు. ఈ హింసకు సంబంధించిన ఆరు కేసులను కేంద్ర సంస్థ సీబీఐ దర్యాప్తు చేస్తుందని చెప్పారు. దాదాపు నెలరోజులుగా మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ఘర్షణల్లో తమ వారిని కోల్పోయిన కుటుంబాలకు సంతాపం తెలియజేస్తున్నానని చెప్పారు.

"మూడు రోజులుగా నేను ఇంఫాల్, మోరె, చురాచాంద్‌పూర్ సహా పలు ప్రాంతాల్లో పర్యటించాను. రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొల్పే దిశగా స్థానిక అధికారులతో మాట్లాడాను. మణిపూర్ గవర్నర్ నేతృత్వంలో పీస్ కమిటీని ఏర్పాటు చేశాం. ఈ ఘటనల వెనుక ఉన్న కుట్రలను గుర్తించేందుకు ఉన్నతస్థాయి సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాం. ఈ దర్యాప్తు పూర్తి తటస్థంగా ఉంటుందని హామీ ఇస్తున్నా" అని వివరించారు.

మృతుల కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రూ.10 లక్షల పరిహారాన్ని అందిస్తాయని అమిత్ షా తెలిపారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు హోం శాఖకు చెందిన చెందిన ఉన్నతస్థాయి అధికారులు రాష్ట్రంలో పర్యటిస్తారని వెల్లడించారు. నకిలీ వార్తల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. "అక్రమ ఆయుధాలు కలిగి ఉన్నవారు వెంటనే వాటిని పోలీసులకు అప్పగించాలి. రేపటి నుంచి కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభమవుతుంది. ఈ సమయంలో ఎవరివద్ద అయినా ఆయుధాలు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవు" అని చెప్పారు.

## 2025 జూన్ నాటికి పోలవరం పూర్తి చేయాలని లక్ష్యం

పోలవరం ప్రాజెక్టును 2025 జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ నీటి పారుదల ఇంజినీర్-ఇన్-చీఫ్ నారాయణ రెడ్డి తెలిపారు. ఏడాది ముందుగానే నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. గురువారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ నేతృత్వంలో పోలవరం ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహించారు. భేటీ అనంతరం సమీక్ష వివరాలను వెల్లడించారు నారాయణ రెడ్డి. అడహక్ నిధుల కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.17,414 కోట్లు కేంద్రాన్ని అడిగిందని తెలిపారు. దీనిపై కేంద్రం పరిశీలిస్తామని చెప్పిందన్నారు. 41.15 మీటర్ల ఎత్తు వరకు అర్ అండ్ అర్ నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరగా, సానుకూలంగా స్పందించిందని చెప్పారు.

## మద్యం పాలసీ మంచిదే అయితే ఎందుకు రద్దు చేశారు?

- మొదటి పేజి తరువాయి

ఈ కేసులో సిసోడియాతో పాటు మనీలాండరింగ్ కు పాల్పడ్డారనే అభియోగం ఎదుర్కొంటున్న సహ నిందితుడు విజయ్ నాయర్ ల మధ్యంతర బెయిల్ పిటిషన్ పై గురువారం విచారణ జరిగింది.

ఈ సమయంలో ఢిల్లీ హైకోర్టు... మీరు తీసుకు వచ్చిన మద్యం పాలసీ మంచిదే అయితే మళ్లీ దానిని ఎందుకు వెనక్కి తీసుకున్నారు..? దీనికి సూటిగా సమాధానం చెప్పాలంటూ పిటిషనర్ల తరపు న్యాయవాదిని ప్రశ్నించింది. గతంలోను కోర్టు ఇదే ప్రశ్న సంధించింది. అయితే నాన్ కన్ఫర్మింగ్ జోన్లలో మద్యం విక్రయాల కోసం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతించలేదని, దీంతో మద్యం పాలసీ విధానాన్ని వెనక్కి తీసుకున్నామని మనీశ్ సిసోడియా తరపు లాయర్లు చెప్పారు. కాగా, సీబీఐ, ఈడీ కేసుల్లో గతంలో దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను ఉపసంహరించుకోవడానికి కోర్టు మనీశ్ సిసోడియాకు మే 24న అనుమతి ఇచ్చింది. దీనిని వెనక్కి తీసుకోకపోవడంతో మే 30న విచారణ చేపట్టింది. మద్యం పాలసీ స్కాంలో మనీశ్ ప్రభావవంతమైన వ్యక్తి అని, అతడిపై ఉన్న ఆరోపణలు తీవ్రమైనవి అంటూ బెయిల్ పిటిషన్లను కొట్టి వేసింది. దీంతో సిసోడియా, విజయ్ మధ్యంతర బెయిల్ పిటిషన్లను దాఖలు చేశారు.

## బంగారు తెలంగాణ కాలె.. బంగారు కుటుంబాలయినయ్

- మొదటి పేజి తరువాయి

పాల్పడ్డారని ఆరోపించారు. వడ్డీలు కట్టడానికి రాష్ట్ర ఆదాయం సరిపోతుందన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం 8 లక్షల కోట్లు అప్పులు చేసిందని చెప్పారు. బ్యాంకుల నుంచే లక్షా 30 వేల కోట్ల అప్పు తీసుకుందన్నారు. కేంద్ర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు కిషన్ రెడ్డి రాష్ట్రంలో హామీలు అమలు కావడం లేదన్నారు కిషన్ రెడ్డి. కేజీ టూ పీజీ, గిరిజన రిజర్వేషన్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. చేసిన పనులకు బిల్లులు రాక సర్పంచ్ లు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఫామ్ హౌజ్ లు పెరుగుతున్నయ్ కానీ పేదలకు డబుల్ బెడ్రూంలు నిర్మించడం లేదన్నారు. ఎస్సీ, మైనార్టీ కార్పొరేషన్ ఎక్కడా అని ప్రశ్నించారు. ఉన్న హాస్పిటల్స్ మూసేశారని.. ఉస్మానియా వర్షం నీటితో ఉరుస్తుందన్నారు. అన్ని పదవులు ఉద్యమ ద్రోహులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రశ్నించే గొంతుకలపై సంకెళ్లు వేస్తున్నారని ధ్వజమెత్తారు. సెక్రటేరియేట్ కు రాని కేసీఆర్ కు సెక్రటేరియట్ ఎందుకని ప్రశ్నించారు. ఏ ఒక్కరితోనే తెలంగాణ ఆవిర్భవించలేదని..అందరూ పోరాడితేనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాష్ట్ర ఏర్పాటులో బీజేపీ కీలక పాత్ర పోషించిందని చెప్పారు. ఆ నాడు జేఏసీలో ఉన్నటువంటి ఏకైక జాతీయ పార్టీ బీజేపీ అని అన్నారు. పార్లమెంట్ లో రాష్ట్ర బిల్లు పాస్ చేయడంలో ప్రతిపక్ష పార్టీగా బీజేపీ పాత్ర పోషించిందన్నారు.

## ద్వితీయ శ్రేణి పౌరులుగా మారతామనే భయంతో ముస్లిలు ఓటు వేస్తున్నారు

దేశంలో మతపరమైన విభజన అంటూ ఏదీ జరగడం లేదని ఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. దేశంలో మెజారిటీ ప్రజల్లో ద్వేషపూరిత ఎజెండాను బీజేపీ ప్రచారం చేస్తోందని ఆరోపించారు. గురువారం ఓ జాతీయ న్యూస్ చానల్ నిర్వహించిన చర్చలో అసదుద్దీన్ మాట్లాడారు. "బీజేపీ ఎంచుకున్న 'హిందుత్వ ఎజెండా' ఆ పార్టీకి ఎన్నికలలో లాభాలు తెచ్చిపెడుతోంది. ముస్లిం వర్గానికి చెందిన వాళ్లు తాము ద్వితీయ శ్రేణి పౌరులుగా మారతామనే భయంతో ఓటు వేస్తున్నారు" అని ఒవైసీ ఆరోపించారు.

"ముస్లిం డోమ్స్ మాదిరి ఉన్నాయన్న కారణంతో తెలంగాణ సచివాలయాన్ని కూల్చివేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అంటున్నారు. తెలంగాణకు అమిత్ షా వచ్చినప్పుడల్లా.. 4 శాతం రిజర్వేషన్లు తొలగిస్తామని చెబుతున్నారు. ఇక్కడ రెండో వైపున ఎవరు మాట్లాడుతున్నారు. రెండు వైపులా సమానంగా ఉన్నప్పుడే పోలరైజేషన్ జరుగుతుంది. హిందుత్వ ఎజెండా వల్లే పోలరైజేషన్ జరుగుతోంది. అంతే తప్ప నా వల్ల కాదు" అని అన్నారు. "ఇస్లాం ఎప్పటికీ ప్రమాదంలో పడబోదు. దేశం, సామాజిక నిర్మాణం, రాజ్యాంగం ప్రమాదంలో ఉన్నాయి" అని అసద్ అన్నారు. కొత్త పార్లమెంటు ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పక్కన పూజారులు ఉండటాన్ని, రాజదండానికి ప్రధాని సాష్టాంగ నమస్కారం చేయడాన్ని ఆయన ప్రస్తావించారు. ఆయన ఒక మతానికి చెందిన ప్రధాన మంత్రినా? అని నిలదీశారు. కొత్త పార్లమెంట్ ప్రారంభోత్సవాన్ని మత పండుగలా మార్చారని, ప్రధాని 'సూపర్ స్టార్'లా మారిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పైనా ఒవైసీ విమర్శలు చేశారు. "కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా ముస్లింలపై దాడులు జరిగాయి. చంపేశారు కూడా. గుజరాత్ అల్లర్ల బాధితులకు కాంగ్రెస్ చేసిన సాయమేంటి? నేను కాంగ్రెస్ ను టార్గెట్ చేయడం లేదు. నిజాలు చెబుతున్నానంతే. 100 రామ మందిరాలు కట్టిస్తామని తెలంగాణ పీసీసీ ప్రెసిడెంట్ చెబుతున్నారు" అని మండిపడ్డారు.

## అమెరికాలో వ్యాపిస్తున్న హెచ్‌ఎంపీవీ వైరస్..

కరోనా మహమ్మారి ప్రభావం దాదాపుగా తగ్గిపోవడంతో యావత్ ప్రపంచం ఇప్పుడిప్పుడే హాయిగా ఊపిరి పీల్చుకుంటోంది. మరోవైపు అగ్రరాజ్యం అమెరికాలో సరికొత్త వైరస్ వ్యాప్తి చెందుతోంది. ఈ వైరస్ ను హ్యూమన్ మెటా న్యూమో వైరస్ (హెచ్‌ఎంపీవీ) అని పిలుస్తున్నారు. అమెరికాలో దాదాపు అన్ని ప్రాంతాల్లో ఈ వైరస్ విస్తరిస్తోంది. చాలా మందిలో ఈ వైరస్ ఉందనే విషయాన్ని కూడా గుర్తించలేము. ఈ వైరస్ కు వ్యాక్సిన్ లేదు.

ఈ వైరస్ అన్ని వయసుల వారికి సోకుతుంది. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై ఈ వైరస్ ఎక్కువ ప్రభావం చూపుతుంది. హెచ్‌ఎంపీవీ వైరస్ సోకిన వారికి జలుబు లక్షణాలు ఉంటాయి. రెండు నుంచి ఐదు రోజుల వరకు లక్షణాలు ఉంటాయి. ఆరోగ్యవంతులు వారంతట వారే రికవరీ అయ్యే అవకాశం ఉంది. దగ్గు, జ్వరం, ముక్కు రంధ్రాలు మూసుకుపోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు ఈ వైరస్ సోకిన వారికి ఉంటాయి. కరోనా వైరస్ మాదిరే ఇది కూడా ఒక మనిషి నుంచి మరో మనిషికి వ్యాప్తి చెందుతుంది.

## టీఎస్‌పీఎస్సీ క్వశ్చన్ పేపర్ల లీకేజీ వ్యవహారంలో కొత్త కోణం

హైదరాబాద్, : టీఎస్‌పీఎస్సీ క్వశ్చన్ పేపర్ల లీకేజీ వ్యవహారంలో కొత్త కోణం బయటపడింది. డీఈ రమేశ్ 8 మందితో కలిసి డీఏవో, ఏఈఈ ఎగ్జామ్స్‌లో హైటెక్ కాపీయింగ్‌కు పాల్పడ్డాడు. మైక్రో రిసీవర్స్, ఇయర్ బగ్స్ సాయంతో ఎగ్జామ్ సెంటర్స్‌లో పరీక్ష రాస్తున్న అభ్యర్థులకు జవాబులు అందించాడు. దీని కోసం హై టెక్నాలజీతో ఓ కంట్రోల్ రూమ్?నే ఏర్పాటు చేసుకున్నాడు. హైటెక్ కాపీయింగ్ కేసులో జూనియర్ అసిస్టెంట్ పూల రవికిశోర్, రాయపురం దివ్య, రాయ పురం విక్రమ్, భరత్ నాయక్, పసికంటి రోహిత్ కుమార్, గాదె సాయిమధులను గురువారం నుంచి మూడు రోజుల పాటు కస్టడీ తీసుకుని సిట్ విచారిస్తున్నది. డీఈ రమేశ్?ను వారం రోజుల కస్టడీ కోరుతూ నాంపల్లి కోర్టులో సిట్? అధికారులు పిటిషన్? ఫైల్ చేశారు. దీనిపై శుక్రవారం విచారణ జరగనుంది.

### పలు కేసుల్లో నిందితుడిగా రమేశ్

2015లో రమేశ్ రెండో భార్య హత్య జరిగింది. ఈ కేసుతో పాటు మరో కేసులో రమేశ్ నిందితు డుగా ఉన్నాడు. దీంతో అతనిపై డిపార్ట్‌మెంట్ యాక్షన్ తీసుకుంది. అప్పటి నుంచి ఖాళీగా ఉంటున్నాడు. పేపర్ లీకేజీకి ముందే డీఈ రమేశ్ హైటెక్ మాస్ కాపీయింగ్ ప్లాన్ చేసినట్లు సిట్ విచారణలో బయపడింది. టీఎస్?పీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైన తర్వాత రమేశ్?తో పాటు మరో 8మంది హైటెక్ కాపీయింగ్?కు స్కెచ్ వేశారు. ఇందుకోసం అవసరమైన మైక్రో రిసీవర్స్, మైక్రో ఇయర్ బగ్స్ ఆన్‌లైన్‌లో కొనుగోలు చేశారు.

### మాస్ కాపీయింగ్ పై డెమో

మాస్ కాపీయింగ్ కోసం సేకరించిన ఎక్విప్?మెంట్?తో డెమోలు నిర్వహించారు. సెటప్ మొత్తం రెడీ అయ్యాక రమేశ్ తన బంధువు పూల రవికిశోర్?తో కలిసి అభ్యర్థుల కోసం సెర్చ్ చేశారు. సిటీలోని కోచింగ్ సెంటర్స్‌లోని అభ్యర్థులను కాంటాక్ట్ అయ్యారు. ఇందులో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏఈఈ), డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ (డీఏవో) పరీక్షలు రాస్తున్న అభ్యర్థులను గుర్తించారు. పాపారావు అనే వ్యక్తి ముగ్గురు డీఏవో, నలుగురు ఏఈఈ అభ్యర్థులకు మాల్ ప్రాక్టీస్ విషయం చెప్పాడు. వారికి నమ్మకం కలిగిన తర్వాత డీల్ సెట్ చేసుకున్నారు. పరీక్షకు ముందే అడ్వాన్స్‌లు తీసుకున్నారు.

### డీఏవో, ఏఈఈ పేపర్ కాపీయింగ్ సక్సెస్

పరీక్షలకు ముందే రమేశ్ టోలీచౌకీలోని ఓ కాలేజీ ప్రిన్సిపాల్ అలీని కలిశాడు. ఇతను ఇన్విజిలేటర్?గా వెళ్తుండటంతో తమకు సహకరిస్తే పెద్దమొత్తంలో డబ్బులిస్తామని ఆశ చూపాడు. అడ్వాన్స్?గా కొంత ముట్టజెప్పాడు. డీఏవో, ఏఈఈ పేపర్స్ వాట్సాప్ ద్వారా తనకు పంపించాలని చెప్పాడు. అభ్యర్థులు, సెంటర్స్ వివరాలు మాత్రం చెప్పలేదు. సైదాబాద్?లోని ఓ ఇంటిని రెంట్?కు తీసుకొని కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకున్నాడు. పరీక్ష ప్రారంభమైన 10 నిమిషాలకే ఇన్విజిలేటర్ అలీ జనవరి 22న డీఏవో, ఫిబ్రవరి 26న ఏఈఈ క్వశ్చన్ పేపర్స్?ను వాట్సాప్?లో రమేశ్?కు పంపించాడు. క్వశ్చన్స్?కు చాట్ జీపీటీలో రమేశ్ టీమ్ ఆన్సర్స్ సెర్చ్ చేస్తూ ఎగ్జామ్ రాస్తున్న అభ్యర్థులకు చెప్పింది. వీరి సాయంతో ముగ్గురు డీఏవో, నలుగురు ఏఈఈ ఎగ్జామ్స్ రాశారు. వీరిలో ఇద్దరికి టెక్నికల్ సమస్య కారణంగా ఆన్సర్స్ అందకపోవడంతో వారు క్వాలిఫై కాలేకపోయారు.

### సురేశ్ ద్వారా ఏఈ పేపర్స్ సేల్

డీఏవో, ఏఈఈ మాస్ కాపీయింగ్‌లో రమేశ్ టీమ్ సక్సెస్ అయ్యింది. ఈ క్రమంలోనే మార్చి 6న జరిగే ఏఈ ఎగ్జామ్ మాస్ కాపీయింగ్ చేసేందుకు రమేశ్ ప్లాన్ చేశాడు. అప్పటికే టీఎస్?పీఎస్సీలోని మాజీ టెక్నీషియన్ సురేశ్ వద్ద ఏఈ పేపర్ ఉన్న విషయం తెలుసుకున్నాడు. రవి కిశోర్?తో కలిసి 30 నుంచి 40 మంది అభ్యర్థులకు ఏఈ పేపర్ సేల్ చేశారు. ఇందులో ఉప్పల్‌కు చెందిన భరత్‌నాయక్, వరంగల్‌కు చెందిన పసికంటి రోహిత్ కుమార్, గాదె సాయి మధు, సతీశ్ ?కుమార్‌ను సిట్ అరెస్ట్ చేసింది. మాల్ ప్రాక్టీస్‌తో ఏఈఈ, డీఏవో పరీక్షలు రాసిన ప్రశాంత్, వదిత్య నరేశ్, మహేశ్?తో పాటు మీడియేటర్ శ్రీనును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## కార్మికులకు 4.9 శాతం డీఏ.. జూన్ నెలతో కలిసి చెల్లింపు

- మొదటి పేజి తరువాయి

పేర్కొన్నారు.

తెలంగాణ ఉద్యమంలో టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగుల పాత్ర మరవలేనిది. ముఖ్యంగా 2011లో దాదాపు 29 రోజుల పాటు సకల జనుల సమ్మెలో పాల్గొని ప్రత్యేక తెలంగాణ కోసం ఆర్టీసీ ఉద్యోగులు పోరాడారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కానుకగా పెండింగ్ లో ఉన్న ఏడో డీఏను ఉద్యోగులకు మంజూరు చేయాలని టీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. క్లిష్ట పరిస్థితుల్లోనూ ఇప్పటివరకు ఏడు డీఏలను సంస్థ మంజూరు చేసింది. మిగిలిన ఒక్క డీఏను త్వరలోనే ఉద్యోగులకు ప్రకటిస్తుందని టీఎస్‌ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు.

## ఒవైసీ కళ్లలో ఆనందం చూడ్డానికే కేసీఆర్ సచివాలయాన్ని తాజ్ మహల్ లాగా కట్టించారు

తెలంగాణ ప్రభుత్వం కొత్త సచివాలయం నిర్మించి, ఇటీవల ప్రారంభించడం తెలిసిందే. అయితే నూతన సెక్రటేరియట్ నిర్మాణ శైలిని విపక్షాలు విమర్శిస్తున్నాయి. రాష్ట్ర బీజేపీ చీఫ్ బండి సంజయ్ కూడా దీనిపై విమర్శనాస్త్రాలు సంధించారు. "కేసీఆర్ కొత్త సెక్రటేరియట్ కడితే అది తాజ్ మహల్ లాగా ఉందని చెప్పింది ఒవైసీనే. కేసీఆర్ కు థాంక్స్ చెప్పింది ఒవైసీనే. నేను కూడా అదే చెబుతున్నా. గతంలో ఆంధ్రాలో ఓ మర్డర్ జరిగింది. ఎందుకు మర్డర్ చేశావని ఆ వ్యక్తిని అడిగితే... బావ కళ్లలో ఆనందం చూడ్డానికి మర్డర్ చేశా అని చెప్పాడు. ఇక్కడ కూడా అదే... ఒవైసీ కళ్లలో ఆనందం చూడ్డానికే కేసీఆర్ సచివాలయాన్ని తాజ్ మహల్ లా నిర్మించారు. అది వాస్తవం కూడా. చూస్తే మీకే అర్థమవుతుంది" అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

## మున్సిపల్ నిధులు పక్కదారి

- మొదటి పేజి తరువాయి

వస్తున్నాయి. ఇప్పటికే రూ.కోట్ల నిధులు దారి మళ్లించారని, ఇప్పుడు ప్రజాప్రతినిధుల కోసం మరిన్ని నిధులు కేటాయించడాన్ని పబ్లిక్?తప్పుపడుతున్నారు.

తాము కౌన్సిల్?సమావేశాల్లో వార్డుల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలని అడిగితే ఎందుకు ఇవ్వడంలేదని కౌన్సిలర్లు ప్రశ్నిస్తున్నారు. ఈ మధ్య కాలంలో కొత్తగూడెం మున్సిపాలిటీకి చెందిన నిధులను ఏమాత్రం సంబంధం లేని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ఆధునీకరణ, హెల్త్? డిపార్ట్?మెంట్, పంచాయతీరాజ్?శాఖలకు రూ.కోట్లలో కేటాయించారు. అయితే ఇదే విషయంపై ప్రతిపక్ష, ఇండిపెండెంట్? కౌన్సిలర్లు పెద్ద దుమారమే తీసుకువస్తున్నారు.

### ఎమ్మెల్యే కాంప్ ఆఫీస్ మొదలుకొని..

కొత్తగూడెం మున్సిపాలిటీకి సంబంధించిన ఫండ్స్?ను సొంత సమస్యల పరిష్కారం, అభివృద్ధికి వాడకుండా సంబంధం లేని ఇతర శాఖలకు పాలకులు, ఆఫీసర్లు కేటాయిస్తున్నారు. సాధారణంగా మున్సిపాలిటీ అభివృద్ధికి ఎమ్మెల్యే తనకొచ్చే ఫండ్స్?నుంచి కొంతమేర ఇస్తుంటారు. ఇక్కడ మాత్రం అందుకు విరుద్ధంగా సాగుతోంది. ఇప్పటికే దాదాపు రూ.5లక్షలను ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్?లో అభివృద్ధి పనులకు కేటాయిస్తూ కౌన్సిల్ తీర్మానం చేసింది. ఇవి సరిపోవడంలేదంటూ మరో రూ.25లక్షలకు పైగా కేటాయించేందుకు రెడీ అవుతున్నట్లు పలువురు కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని ముర్రెడు వాడు బ్రిడ్జిపై లైటింగ్, ఇతరత్రా పనుల కోసం దాదాపు రూ.2.50లక్షల మేర కేటాయించారు. ఇదే క్రమంలో పట్టణంలోని రామవరంలో గల మాతాశిశు సంరక్షణ కేంద్రంలోని పార్క్, ఇతరత్రా అభివృద్ధి పనులకు దాదాపు రూ.55 లక్షలు కేటాయించారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా మాతాశిశు సంరక్షణ కేంద్రంలో హెల్త్?డిపార్ట్?మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న న్యూట్రీషియన్?కిట్ల పంపిణీకి రూ.1.80లక్షలను కేటాయించారు. ఇవే కాకుండా ఆర్టీసీ బస్టాండ్ ను ఆధునీకరించేందుకు దాదాపు రూ. 80లక్షలను మున్సిపాలిటీ ఫండ్స్?నుంచే కేటాయించారు.

### ఇక్కడి సమస్యల సంగతేంటి?

కొత్తగూడెం మున్సిపాలిటీ ఆఫీసర్లు, పాలకులు వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. పట్టణంలోని పలు సమస్యలతోపాటు అభివృద్ధిని వారు గాలికొదిలేశానే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలోని ఇంటర్నల్ రోడ్లు, డ్రైనేజీలు అధ్వానంగా తయారయ్యాయి. ప్రతి రోజు పట్టణవాసులకు నీటి సరఫరా చేయలేని దుస్థితి నెలకొంది. పైపు లైన్ల లీకేజీలను కూడా పట్టించుకోవడంలేదు. ఇవే కాకుండా పట్టణ అభివృద్ధిపై దృష్టి సారించాల్సిన పాలకులు, ఆఫీసర్లు ఏ సమస్యా లేనట్టు వ్యవహరిస్తున్నారు. కాగా తమ వార్డులకు నిధులు కేటాయించాలని పలుమార్లు కౌన్సిల్ మీటింగ్?లో చర్చించినా పట్టించుకోవడం లేదని, ఇతర శాఖలకు ఫండ్స్ ఎలా కేటాయిస్తున్నారంటూ కౌన్సిలర్లు ప్రశ్నిస్తే కలెక్టర్?చెప్పారంటూ చైర్ పర్సన్, ఆఫీసర్లు సమాధానమివ్వడం కామన్?గా మారింది. దీనిపై అధికార బీఆర్ఎస్ తోపాటు, ప్రతిపక్ష కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 11వ వార్డులో శ్మశాన వాటికకు వెళ్లే రోడ్డు, అక్కడ ఏర్పాట్లు, 24వ వార్డులోని శ్మశాన వాటిక డెవలప్ మెంట్, ఎలక్ట్రికల్, గ్యాస్?దహన వాటికల ఏర్పాటుకు ఫండ్స్ కావాలని అడుగుతున్నా అధికారుల్లో ఉలుకూ పలుకు లేదని ఆయా వార్డుల కౌన్సిలర్లు వాపోయారు.

## రాష్ట్రంలో బీజేపీ లేదు.. కాంగ్రెస్ మాకు పోటీనే కాదు

- మొదటి పేజి తరువాయి

ఓట్లు వేస్తారని నేను అనుకోవడం లేదు. మైనార్టీలంతా కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంకే ఓటు వేస్తారని కూడా అనుకోవడం లేదు. మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకుంటారని భావిస్తున్నాను" అని చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ నేతల మాటలు నమ్మి 'చేతిలో ఉన్న రూపాయి పడేసి.. చిల్లర ఏరుకోవద్దు' అని ప్రజలకు సూచించారు. దేశంలో కాంగ్రెస్, బీజేపీ తప్ప వేరే పార్టీలు లేవు అన్నట్టుగా మాట్లాడడం సరికాదన్నారు.

### లోక్ సభ సీట్ల పెంపుపై చర్చ జరగాలి..

అవుటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) టెండర్ ప్రక్రియ నిబంధనల ప్రకారమే జరిగిందని కేటీఆర్ తెలిపారు. ఇందులో తప్పు జరిగినట్టు ఆధారాలుంటే కోర్టుకు వెళ్లాలని ప్రతిపక్షాలకు సూచించారు. "లోక్‌సభ సీట్ల పెంపుపై చర్చ జరగాల్సిన అవసరం ఉంది. జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకుండా నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సిన అవసరం ఉంది. దేశంలో ప్రతి ఒక్కరూ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పన్నులు కడుతున్నారు. ఉచితాలు అనుచితం అంటూ మాట్లాడుతున్న నాయకులు, ప న్నులు చెల్లిస్తున్నామంటూ మాట్లాడుతున్న జనాలు.. ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి" అని అన్నారు. రాహుల్ పార్టీకి బదులు ఎన్‌జీవో లేదా దుకాణం నడపాలని విమర్శించారు. కాగా, తన విదేశీ పర్యటనతో 42 వేల ఉద్యోగ, ఉపాధి అవకాశాలను తెలంగాణకు తీసుకొచ్చానని కేటీఆర్ తెలిపారు.

## మే నెలలో 12 శాతం పెరిగిన జీఎస్టీ వసూళ్లు

- మొదటి పేజి తరువాయి

రూ.1.41 లక్షల కోట్ల జీఎస్టీ వసూలు కాగా... 2023 మే నెలలో రూ.1,57,090 కోట్ల జీఎస్టీ వసూలైనట్టు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇందులో కేంద్ర జీఎస్టీ వాటా రూ.28,411 కోట్లు కాగా, రాష్ట్రాల జీఎస్టీ రూ.35,828 కోట్లు అని వివరించింది. సమీకృత జీఎస్టీ వసూళ్ల విలువ రూ.81,363 కోట్లు (దిగుమతి సుంకం రూ.41,772 కోట్లతో కలిపి) అని, సెస్ రూ.11,489 కోట్లు (దిగుమి సుంకం రూ.1,057 కోట్లతో కలిపి) అని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది.

కాగా, ఈ ఏడాది ఏప్రిల్ లో వసూలైన రూ.1.87 లక్షల కోట్ల జీఎస్టీ ఇప్పటివరకు అత్యధికంగా నిలిచింది.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
శుక్రవారం | మేడ్చల్
2 జూన్ 2023
www.subhatelangana.in


## వైయస్ఆర్ రైతుభరోసా - పీఎం కిసాన్ నిధులను...
## రైతన్నల ఖాతాల్లో జమ చేయనున్న సీఎం వైయస్ జగన్




వరుసగా ఐదో ఏడాది, వైయస్ఆర్ రైతుభరోసా – పీఎం కిసాన్.. ప్రతి ఏటా 3 విడతల్లో రూ. 13,500 రైతుభరోసా సాయం, ఈ ఏడాది మొదటి విడతగా ఒక్కొక్కరికి రూ. 7,500 చొప్పున 52,30,939 మంది రైతన్నల ఖాతాల్లో రూ. 3,923.21 కోట్లను నేడు కర్నూలు జిల్లా పత్తికొండలో జమ చేయనున్న సీఎం వైయస్ జగన్.

ఏ సీజన్లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోగానే పరిహారం అందిస్తూ.. 2023 మార్చి, ఏప్రిల్, మే నెలల్లో కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన 47,999 మంది రైతులకు రూ. 44.19 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ, కల్లాల్లో పంట దెబ్బతిన్న 3,469 నుంచి జొన్న, మొక్కజొన్న రైతులకు రూ. 9.43 కోట్ల ప్రత్యేక పరిహారం కూడా నేడు జమ.

# ఏపీ పాలిసెట్ అప్షన్ల ప్రక్రియ వాయిదా




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాలిసెట్లో అర్హత సాధించిన అభ్యర్థులకు కోర్సులు, కాలేజీల ఆప్షన్ల ప్రక్రియను వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు. ఇవాల్టి నుంచే ప్రారంభం కావాల్సి ఉండగా, వెబ్సైట్లో మార్పులు చేస్తున్నందున వాయిదా వేసినట్లు వెల్లడించారు. కొత్తగా ఆప్షన్ల ప్రక్రియ, కౌన్సెలింగ్, సీట్ల కేటాయింపు వంటి అంశాలపై త్వరలో కొత్త తేదీలను ప్రకటిస్తామన్నారు. రిజిస్ట్రేషన్, ఫీజు చెల్లింపునకు ఈనెల 5 వరకు గడువు ఉందని చెప్పారు.


# 83వ రోజు హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్ర



**కుత్బుల్లాపూర్:** 125(గాజులరామారం)డివిజన్ భరత్ ఫంక్షన్ హాల్ వద్ద నుండి యాత్రను ప్రారంభించడం జరిగింది ద్వారకా నగర్ మరియు గాజులరామారం గ్రామం వరకు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంత్ రెడ్డికి గడప గడపకు హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్ర చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ ,కరపత్రాలను అందజేస్తూ బిజెపి, బి ఆర్ ఎస్ ప్రభుత్వాల ద్వందనీతిని, అధికారం కోసం మోసపూరిత హామీలతో ప్రజలకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇంట్లో ఇద్దరు వృద్దులు ఉంటే ఇద్దరికీ కలిపి పెన్షన్ రూ 5000. ఈ ఎన్నికలో ప్రజలోకి వెళ్ళాలని అని సూచించారు . .ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె.జేమ్స్ ,జంగిర్ భాయ్, సిద్దనోళ్ల సంజీవరెడ్డి, రషీద్,బోయిని వెంకటేష్ ,మాజీవర్డ్ మెంబెర్ గణేష్,ఎండీ .లాయక్ ,రహీమ్ ,కలీం ,యుసిఫ్ ,అజయ్ ,సద్దామ్, గఫర్ ఖాన్ ,రాహుల్ , అసిఫ్ ,జుబేర్ ,నాయబ్ ,సద్దామ్ ,శ్రీనివాస్ గుప్త , ఎం.డి అంజాద్,అహ్మద్,సందీప్ మహిళా నాయకులు షేక్ రెహానా,రాధా ,శారదా మరియు యువజన నాయకులు తతిదారులు పాల్గొన్నారు.


# రాజేష్, సుజాత మృతి కేసు ఇంకా దర్యాప్తులోనే ఉంది...

**రాచకొండ పోలీస్ కమిషనర్ చౌహన్....**



**ఎల్బీనగర్ :** హయత్ నగర్ ఠాణా పరిధిలో మూడు రోజుల క్రితం జరిగిన సంఘటనలో రాజేష్ పోస్టుమార్టం రిపోర్ట్ లో ఎలాంటి గాయాలు లేవని రాజేష్, సుజాతకు సంబంధం ఉందని ఆధారాలు సేకరించామని రాచకొండ సిపి దేవేంద్ర సింగ్ చౌహాన్ తెలిపారు. సుజాత కొడుకు జయచంద్ర రాజేష్ విషయం తెలియడంతో జయచంద్ర, రాజేష్ ను కొట్టడం జరిగిందని రాజేష్ ప్రతిరోజు సుజాత ఇంటి చుట్టూ తిరుగుతుండేవాడని మీడియా సమావేశంలో సిపి వెల్లడించారు.ఒకేరోజు ఇద్దరు పురుగుల మందు త్రాగలేదని మొదట సుజాత పురుగుల మందు త్రాగిందన్నారు.రాజేష్, సుజాత మృతి కేసు ఇంకా దర్యాప్తులో ఉందని పూర్తి వివరాలు త్వరలో అందిస్తామని రాచకొండ సీపి దేవేంద్ర సింగ్ చౌహాన్ క్యాంప్ ఆఫీస్ మీడియా సమావేశంలో వెల్లడించారు.

# పురాతన దేవాలయాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం





- పురాతన దేవాలయాలకు మహర్దశ
- శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన
- విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం :**పురాతన దేవాలయాల అభివృద్దే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం ఆని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు.

తుక్కుగూడ మునిసిపాలిటీ పరిధిలోని జన్నాయి గూడ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేసిన సందర్భంగా ఆలయాభివృద్ధి పనులను గురువారం నాడు విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు.

ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ కి నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.

తెలంగాణ ప్రభుత్వ సహకారంతో మహేశ్వరం నియోజకవర్గ అతి పురాతనమైన ఆలయాలకు మహర్దశ పట్టనుందన్నారు. ఇప్పటికే నియోజకవర్గ కేంద్రంలోని శివగంగా దేవాలయం, తుక్కుగూడ మునిసిపాలిటీ ఫాబ్ సిటీ శ్రీ వెంకటేశ్వర ఆలయం,ఆర్ కె పురం డివిజన్ లోని ఖిలా మైసమ్మ దేవాలయానికి, బాలాపూర్ లో గల వేణుగోపాలస్వామి మందిరానికి, జిల్లెల గూడ శ్రీ వెంకేశ్వర స్వామి గుడులకు కోటి రూపాయల చొప్పున మంజూరు అయిన విషయం తెలిసిందే ఆని అదే విధంగా గట్ పల్లి శ్రీ వీరంజనేయ స్వామి మందిరానికి కోటి రూపాయలు, ఉప్పగడ్డ తండా శ్రీ సేవాలాల్ మహరాజ్ గుడికి కోటి రూపాయల చొప్పున నిధుల విడుదల అయ్యాయని ఆయా దేవాలయాలలో మౌలిక సదుపాయాల కల్పనకు,భక్తుల సౌకర్యాలకు ఈ నిధులు వినియోగించనున్నారని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో ధూప,దీప,నైవేద్యాలు జరిగేలా ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా యాదాద్రి టెంపుల్ ను పునర్నిర్మాణం చేసి భక్తులకు అందుబాటులోకి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారికే దక్కుతుందని అన్నారు. నియోజకవర్గంలోని అతి పురాతనమైన దేవాలయాల అభివృద్ధికి కోరిన వెంటనే నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి నియోజకవర్గంలోని 8 ప్రాచీన దేవాలయాల్లో కోట్ల రూపాయల నిధులతో మౌలిక సదుపాయాల కల్పన,ఇతర పనులు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు.ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు,కులాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.బ్రాహ్మణ పరిషత్ భవనాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు బ్రాహ్మణులకు అనేక వరాలు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోనెమోని శివశంకర్ ముదిరాజ్, సూర్యగ్గ ఎల్లమ్మ చైర్మన్ రెడ్డిగళ్ళ రత్నం, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు జీ లక్ష్మయ్య, మహిళా అధ్యక్షురాలు పద్మ భాస్కర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు సామెల్ రాజు, వైస్ చైర్మన్ భవానివెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు రవి నాయక్, సప్పిడి లావణ్య రాజు ముదిరాజ్, బూడిద తేజస్విని శ్రీకాంత్ గౌడ్, రెడ్డిగళ్ళ సుమన్, డైరెక్టర్ బాట సురేష్, బాలాజీ వెంకటేశ్వర స్వామి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, శివకుమార్,శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్, ఎంపీటీసీ లింగం సురేష్, ఉప్పలతల శ్రీనివాస్, యాదగిరి, బుచ్చిరెడ్డి, ఆలయ ఈవో ఎండోమెంట్ అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించిన

- పోచంపల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు చిట్టిపోలు శ్రీనివాస్
- పోచంపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కు ఎలాంటి సంబంధం లేదు
- రాజకీయంగా దెబ్బతీయడానికే చేస్తున్న కుట్రలు



**భూదాన్ పోచంపల్లి:**భువన్ పోచంపల్లిలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ భూ కబ్జా చేశారంటూ సోషల్ మీడియా (వాట్సాప్) లలో వైరల్ అవుతున్న విషయాన్ని పోచంపల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు చిట్టిపోలు శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. కోయడ శ్రీనివాస్ అనే వ్యక్తి సంవత్సరం క్రితం ఆగస్టు 2021 సంవత్సరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేద్దామని కొయ్యడ శ్రీనివాసు నాకు పదే పదే ఫోన్ చేస్తూ దశరథ రామయ్య అనే ద్వారా నేను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నానని అతనితో మీరు కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారం కలిసి చేద్దామని మీకు అతనితో పరిచయం చేపిస్తాను అని చెప్పి అతను తక్కువ ధరకు ల్యాండ్ ఇస్తాడని మీరు ఎక్కువ ధర కు అమ్ముకొని వ్యాపారం చేసుకోవచ్చని ఆశ చూపి నన్ను ఇందులోకి లాగి రాజకీయంగా బధనం చేయడానికి కోయడ శ్రీనివాస్ కుట్రలు చేస్తున్నారని చిట్టిపోలు శ్రీనివాస్ అన్నారు. శ్రీ మిత్ర వెంచర్ సంబంధించి పోచంపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కు ఎలాంటి సంబంధం లేదని శ్రీనివాస్ తెలిపారు. చిట్టిపోలు శ్రీనివాస్ ని రాజకీయంగా వ్యక్తిగతంగా దెబ్బతీయడానికే కుట్రలు చేశారని కోహెడ శ్రీనివాస్ తో వ్యక్తిగతంగా వ్యాపారానికి సంబంధించి మాట్లాడిన ఆడియోలను వాట్సప్ గ్రూపులలో వైరల్ చేసి నన్ను రాజకీయంగా దెబ్బతీయడానికి కుట్రలు చేశారని ఆయన ఆరోపించారు. నాకు ఎలాంటి సంబంధం లేదని శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం సంబంధించిన ఫోన్లు ఆడియోను రికార్డు చేసి నేను మాట్లాడింది మాత్రమే వినిపించేలా చేసి వారు మాట్లాడింది ఎడిట్ చేసి నన్ను రాజకీయంగా దూరం చేయాలన్న ఉద్దేశంతో కొంతమంది కావాలని కుట్రలు చేశారని శ్రీనివాస ఆరోపించారు. వెంచర్లు ఎలాంటి అక్రమాలు జరగలేదని తీవ్రంగా ఖండించారు. వాట్సాప్ లో వైరల్ అవుతున్న విషయాన్ని ఎవరు నమ్మొద్దని అదంతా తప్పులు ప్రచారం అని శ్రీనివాస్ అన్నారు.ఇందులో ఎవరికి ఎలాంటి సంబంధాలు లేవని అన్నారు.

# దశాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలి....

- మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య.....
- వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి......

**తొర్రూర్ డివిజన్:**జూన్ 2 నుండి 22 వరకు తెలంగాణ అవతరణ సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను అంగ రంగ వైభవంగా నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ సింగారపు కుమార్, సిఐ సత్యనారాయణ, ఎస్సై సతీష్.అన్ని డిపార్ట్మెంట్ల ఆఫీసర్లతో ప్రజా ప్రతినిధులతో దశాబ్ది ఉత్సవాలపై సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిపై పట్టణంలో చర్చ జరగాలన్నారు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పట్టణాల్లో గ్రామాల్లో వేగంగా అభివృద్ధి జరిగిందన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్తు రైతుబంధు, రైతు భీమా వంటి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు గ్రామాల్లో త్రాగునీరు సాగునీరు సమస్యలు లేదన్నారు, దశాబ్ది ఉత్సవాల్లో అభివృద్ధిని కండ్లకు కట్టేలా కార్యక్రమాలను రూపొందించాలన్నారు దశాబ్ది ఉత్సవాలను పండగల నిర్వహించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, సీనియర్ అసిస్టెంట్ కట్ట స్వామి, రాజయ్య, రాజు, శ్రావణ్, కనకరాజు, రాంబాయి, బిల్ కలెక్టర్లు, బంధు విజయ, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గ్రామంలో ఉన్న ఆవులకు, ఎద్దులకు రెడ్ స్టిక్కరింగ్

- గూడూరు ఎస్సై రానా ప్రతాప్ ఆధ్వర్యంలో
- హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు.



**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో గూడూరు పోలీసులు ప్రమాదాలకు నివారణ చర్యలు చేపట్టడం జరిగింది. మండలంలోని భూపతి పేట, మరిమిట్ట గ్రామాలలో కొన్ని రోజుల క్రితం పశువులను వాహనాలు గుద్దుకొని ప్రమాదవశాత్తు ప్రమాదాలకు గురై, లేక మరణించిన సంఘటనలు కు నివారణగా ఆ గ్రామాలలో ఉండబడినటువంటి ఆవులు, ఎద్దులకు, పలు రకాల పశువులకు గూడూర్ ఎస్సై రాణాప్రతాప్ ఆధ్వర్యంలో ఆవు ల కొమ్ములకు,ఎద్దు కొమ్ములకు, బర్రెలకు ఉన్నటువంటి కొములకు, ఇతర పశువులకు రెడ్ స్టిక్కరింగ్ వేయించడం జరిగినది.ఆ గ్రామాలలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్న కొద్ది నివారణ చర్యలు చేపట్టకపోవడం వల్ల గూడూరు పోలీసులు ఈ వినూత్న కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎస్సే రాణా ప్రతాప్, కానిస్టేబుల్ అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి గ్రామ సర్పంచ్ సహాయం



**(తొర్రూర్ డివిజన్ :** మంగళవారం రోజున సంకినేని జగ్గీవన్ రావ్ అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది... అందుకుగాను గ్రామ సర్పంచ్ సెగ్యం సురేఖ సురేందర్ గారు వారి యొక్క కుటుంబాన్ని పరామర్శించి అరకింట రైసు డొనేట్ చేయడం జరిగింది.... కావున సర్పంచి గారికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
శుక్రవారం | మేడ్చల్
2 జూన్ 2023
www.subhatelangana.in


# సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజలకు అండగా తెలంగాణ ప్రభుత్వం




- ప్రజా సంక్షేమానికే తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట
- పోచంపల్లి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న
- యాదాద్రి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి,:** ప్రజా సంక్షేమానికే తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని యాదాద్రి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. భువనగిరి నియోజకవర్గం భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలో బాలాజీ ఫంక్షన్ హాల్ లో..పోచంపల్లి మున్సిపాలిటీ 13 వార్డుల కార్యకర్తలు,మెహర్ నగర్ జలాల్పురం,భీమన పల్లి ,అ%శీ%తమ్మ గూడెం,దోతి గూడెం ,జిబ్లక్ పెల్లి ,దంతూరు , కనుముక్కుల,వంక మామిడి , ధర్మారెడ్డి పల్లి,శివారెడ్డి గూడెం గ్రామాల కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వయోవృద్ధులకు 2000 రూపాయలు పెన్షన్ ఇస్తున్న పెద్దకొడుకుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని వర్ణించారు. తెలంగాణ రాష్ట్రంలో అవలంబిస్తున్న సంక్షేమ పథకాలు, మిషన్ భగీరధ, చెరువుల సుందరీకరణ అక్కడితో ఆగకుండా కంటి వెలుగు ఒక గొప్ప కార్యక్రమాన్ని తీసుకొచ్చిన మహనీయుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. యాదాద్రి నియోజకవర్గంలో అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని మరొకసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేద ప్రజల కోసం రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. చేనేత కార్మికుల కోసం చేనేత భీమా కూడా తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టే కలిసి పని చేస్తే నియోజకవర్గంలో గెలుపు మనదే అవుతుందన్నారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రజా సంక్షేమ అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ సాధ్యమవుతుందని అన్నారు.ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి భారీ ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పార్టీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు, బిఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి, MD అమీజ్ రాజీనామా



**తొర్రూర్ డివిజన్** :మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మైనారిటీ సెల్ మండల ఉపాధ్యక్షులు పార్టీ సభ్యత్వానికి తన పదవికి రాజీనామా చేస్తూ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.గత ఐదు సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించి ఎమ్మెల్యే ఎంపీటీసీ సర్పంచ్ ల గెలుపు కోసం కృషి చేసినాడు గత కొంతకాలంగా చర్లపాలెం వాసి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి రాజేందర్ రెడ్డి గారు పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని వస్తున్న వార్త కథనాలకు నిన్న రాహుల్ గాంధీ అమెరికా పర్యటనలో వారిని కలిసిన విషయం చూసి వారు గతంలో నుండి చర్లపాలెం గ్రామ హై స్కూల్, నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు స్థలం ఏర్పాట్లు, భాగంగా తొర్రూరు మండల కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి తో పాటు మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తుండడంతో ఆకర్షితుడై ఝాన్సీ రెడ్డి రాజేందర్ రెడ్డి గారి నాయకత్వంలో పనిచేయుటకు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.


## భారత పార్లమెంటు భవనం ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ఆహ్వానించక పోవడం బాధాకరమైన సంఘటన

- భారతదేశం మొదటి పౌరుడు రాష్ట్రపతి ని ఆహ్వానించకపోవడం వారిని అవమానించినట్టే అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్



**తొర్రూర్ డివిజన్** :తొర్రూర్ డివిజన్ స్థానిక మున్సిపల్ కేంద్రం మహబూబాబాద్ జిల్లాలో నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భారతదేశ నూతన భారత పార్లమెంటు ప్రారంభోత్సవ కార్యక్రమానికి భారతదేశ మొదటి పౌరురాలు భారత రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం భారతదేశాన్ని భారత రాజ్యాంగాన్ని అవమానించినట్టే అని నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్ అన్నారు, చాలామంది భారతదేశంలో ప్రముఖులను ఆహ్వానించకపోవడం ఓన్లీ వన్ సైడ్ మాత్రమే చేసినట్లు అవుపిస్తుందని వారు ఆరోపించారు, నూతన గృహప్రవేశానికి అందర్నీ ఆహ్వానించినట్లు భారత పార్లమెంట్ భవనాన్ని కూడా అందరినీ ఆహ్వానిస్తే బాగుఅన్నారు, అన్ని పార్టీల అధ్యక్షులను పిలిచి ప్రారంభోత్సవం చేస్తే భారతదేశ పౌరులను గౌరవించినట్లుగా ఉండు అని నేషనల్ హ్యూమన్ రైట్స్ సభ్యులు భావించారు,

## నూతన వస్త్ర, ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన మంత్రి వర్యులు గౌ. శ్రీ. ఎర్రబెల్లి దయాకర్ రావు.



**తొర్రూర్ డివిజన్** :ఈ రోజు తొర్రూరు డివిజన్ కేంద్రంలోని %దీ=ా% పార్టీ తొర్రూరు పట్టణ ఉపాధ్యక్షులు రాయిశెట్టి ఉపేందర్ - మమత గారి కుమార్తెలు అఖిల - అక్షయ లకు నూతన వస్త్ర, ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని వారిని ఆశీర్వదించిన రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు గౌ. శ్రీ. ఎర్రబెల్లి దయాకర్ రావు గారు. ఈ కార్యక్రమంలో మహాబాద్ జిల్లా జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపెల్లి రామచంద్రయ్య, %ూ=% డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నామనేని శ్రీనివాసరావు, %దీ=ా% పార్టీ 6వ అధ్యక్షులు రాయిశెట్టి వెంకన్న, సర్పంచ్ హపావత్ సురేష్, గంపల శంకరయ్య, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వెలికట్ట గ్రామ ఊర చెరువు మత్తడి ప్లాట్ ఫారం రిపేర్ పనులు ప్రారంభం చేసిన జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళ పెల్లి శ్రీనివాస్



**తొర్రూర్ డివిజన్** :తొర్రూరు మండలం వెలికట్ట గ్రామంలో ఉరచేరువు మత్తడి, ఫ్లాట్ ఫామ్ పనులను మంగళపల్లి శ్రీనివాస్ చిన్న నీటిపారుదల శాఖ ద్వారా మంజూరైన 6,45,000/ మంజూరీ ఐన నిధులతో ఈ పనిని ప్రారంభించారు.
మత్తడి ఫ్లాట్ చాలా కాలంగా రిపేర్ లో ఉన్నది చెరువు నిండిన ప్రతిసారీ నీరు వృధాగా పోతుంది, ఆయకట్టు రైతులు ఇబ్బంది పడుతున్నారు, పరిస్థితిని ఇరిగేషన్ అధికారుల దృష్టికి కి తీసుకెళ్ళి నిధులు మంజూరీ చేయించి ఈరోజు పనులు ప్రారంభించనైది.
మన రాష్ట్ర%శీ%లో సాగునీటి కోసం సీఎం కెసిఆర్ అధిక ప్రాధాన్యత ఇస్తూన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోసాని పుష్ప లీలా , ఉప సర్పంచ్ దీకొండ యాకన్న, ,నాయకులు పోసాని రాములు, బత్తుల యాకయ్య, కొమ్ము రాములు, దీకొండ బాలకృష్ణ,కొమ్ము సోమయ్య, బందు రవి,బందు రాహుల్, కొమ్ము వినయ్, కొమ్ము నరేష్,బంధు యాకయ్య,కొమ్ము సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## మహాజన సంపర్క్ అభియాన్ జయప్రదం చేయాలి...

**తొర్రూర్ డివిజన్** :ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి 9 ఏళు ్ళ పూర్తయిన సందర్భంగా బీజేపీ నేటి నుంచి జూన్ 30తేదీ వరకు మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అని బీజేపీ శ్రేణులు జయప్రదం చేయాలని బీజేపీ మానుకోట జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్ రావు పిలుపునిచ్చారు. ఈ రోజు తొర్రూర్ లో బిజెపి మండల కార్యవర్గ సమావేశం తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ సభాధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో బీజేపీ మానుకోట జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్ రావు గారు ముఖ్య అతిథిగా హాజరై మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారి సమర్థ,దూరదృష్టి గల నాయకత్వం లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సమాజంలోని వెనుకబడిన, అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తోందని అని తెలిపారు.ప్రపంచ వేదిక పై భారత దేశం తనదైన ముద్ర వేస్తోందని మన సాంస్కృతిక వారసత్వ పునరుద్ధరణ, మౌళిక సదుపాయాల అభివృద్ధి, కోసం నరేంద్ర మోడీ గారు నిరంతరం కృషి చేస్తున్నారు అని నవ భారత నిర్మాణం కేవలం నరేంద్ర మోడీ గారి తోనే సాధ్యం అని తెలిపారు.భారత్ ను విశ్వ గురువు స్థానంలో నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ గారి కి ప్రతీ ఒక్కరూ బాసటగా నిలవాలని కోరారు.రాష్ట్రంలో కేసీఆర్ సర్కారు అసమర్థత చేతకాని తనం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా ఉద్దేశ పూర్వకంగా జాప్యం చేయడం వల్ల అకాల వర్షాలు కురిసి ధాన్యం తడిసి పోయింది అని,రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని తెలిపారు.కాంటాలు పూర్తయి నెల రోజులు పూర్తయినా ఇంత వరకు రైతుల అకౌంట్లో డబ్బులు వేయలేదని ఆయన,మంత్రి గంగుల కమలాకర్ అబద్దాలు చేబుతూ రైతులను మోసం చేస్తున్నారు అని,క్షేత్ర స్థాయిలో పరిస్థితి తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు.తొర్రూరు మండలంలోని రైతుల దగ్గర మిల్లర్లు పదివేల రూపాయలు వసూలు చేస్తూ రైతులను దోచుకుంటున్నారని,మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు ఇంత వరకు స్పందించక పోవడం సిగ్గు చేటని తక్షణమే స్పందించి రైతుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్న మిల్లర్ల పై చర్యలు తీసుకొని వాటిని సీజ్ చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.తొర్రూర్ మండలంలోని సమస్యలపై పలు తీర్మానాలు ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు బొమ్మనబోయిన కుమార్, అన్నం మధుసూదన్ రెడ్డి, మంగళపళ్ళి యాకయ్య, పైండ్ల రాజేష్, రాయపురం రాజకుమార్,కాగు నవీన్, సంతోష్, శివ, సురేష్, వెంకన్న,గంధం రాజు,శివసాయి,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతమైన భూమిపై ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి స్పందించాలి

- తక్షణమే మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ ను బర్తరఫ్ చేయాలి
- పోచంపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ భారత లవ కుమార్
- మున్సిపల్ భూమి అన్యాక్రాంతం పై అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా





**భూదాన్ పోచంపల్లి,** భూదాన్ పోచంపల్లి మున్సిపల్ పరిధిలో అన్యాక్రాంతమైన భూమిపై ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి స్పందించాలని పోచంపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ భారత లవ కుమార్ అన్నారు. పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుమారు 40 వేల గజాల భూమి అన్యాక్రాంతం అయిందని దానికి ప్రధాన కారకుడు మున్సిపల్ చైర్మన్ భర్త చిట్టిపోలు శ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి ని తమ పదవుల నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం అఖిల పక్షం ఆధ్వర్యంలో పోచంపల్లి పట్టణంలోని నేతాజీ చౌరస్తాలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ కన్వీనర్ భారత లవ కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీకి చెందిన కోట్ల రూపాయల విలువ చేసే భూములను అక్రమంగా అమ్మి సొమ్ము చేసుకున్న చిట్టిపోలు శ్రీనివాస్ పై ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ వ్యవహారంపై బాధ్యులను చేస్తూ మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి తో పాటు శ్రీనివాస్ కు సహకరించిన వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి మరికొందరు కౌన్సిలర్లను బర్తరఫ్ చేయాలని ఆయన అన్నారు. అధికార పార్టీ ముసుగులో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అండదండలతో పోచంపల్లిలో భూ బకాసురుల్లాగా ప్రజలకు చెందాల్సిన ప్రభుత్వ ఆస్తులను అన్యాక్రాంతం చేయడంతో పాటు ప్రైవేటు వ్యక్తులకు అమ్మి కోట్లు గడిచారని విమర్శించారు. ఇప్పటికే పూర్తి ఆధారాలతో వివిధ సందర్భాలలో ఆడియో టేపుల ద్వారా నిజాలను ప్రజలకు తెలియజేశామన్నారు. నిసిగ్గుగా చిట్టిపోలు శ్రీనివాస్ భూ కుంభకోణం వ్యవహారంలో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రజలు పట్టం కడితే ప్రజల ఆస్తిని కాజేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో అధికారులు సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు చేపట్టకుంటే బీఆర్ఎస్ నాయకుల భూ కుంభకోణం పై పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ భోగభానుమతి విష్ణు, పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షురాలు మెరుగు శశికళ, అఖిలపక్ష నాయకులు నల్ల లక్ష్మణ్ మాదిగ, చేనేత జన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చింతకింది రమేష్, గునిగంటి రమేష్ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షుడు దోర్నాల సత్యనారాయణ, బిజెపి రాష్ట్ర నాయకుడు సుర్కంటి రంగారెడ్డి, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, గునిగంటి వెంకటేష్, కుక్క కుమార్, ముప్పిడి శ్రీనివాస్, బిజెపి నాయకుడు డబ్బికారు సాయిష్, గంజి బసవలింగం, ఎండి సుల్తానా, జినుకల కుమార్, జయ సూర్య తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకొని..ప్రతిభావంతులైన క్రీడాకారులుగా ఎదగాలి...

- తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య
- క్రీడలు ఆక్సిజన్ లాంటివి... వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి



వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతిభావం తులైన క్రీడాకారు లుగా ఎదగాలని తొర్రుర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు బుధవారం మధ్యాహ్నం మున్సిపల్ కేంద్రంలోని యతిరేజరావు పార్క్ గ్రౌండ్ లో 1 మే నుండి బాల బాలికలకు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు తొర్రూర్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పలు క్రీడల్లో ఉచిత వేసవి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిబిరంలో పాల్గొనే క్రీడాకారులకు ప్రోత్సాహకంగా మున్సిపల్ శాఖ ద్వారా ప్రతి ఒక్కరికి ఆట దుస్తులు, ఆట వస్తువులు, ఉదయం సాయంత్రం వారికి స్నాక్స్ అందించడం జరుగుతుందని చైర్మన్ అన్నారు.

తొర్రూర్ ప్రాంతం రానున్న రోజుల్లో క్రీడలకు హబ్ గా మారనుందని, మినీ స్టేడియం ఏర్పాటు కాబోతుందని, బాల్యంలోనే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని ప్రతిభావంతులైన క్రీడాకారులుగా ఎదగాలని, క్రీడల్లో ఆరోగ్యం, భవిష్యత్తు ఉంటుందని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదవగళం, ఆడగలం, పాడగల%శీ% ఏ పని నైనా చేయగలమని, ఆటలతో ధైర్య సాహసాలు స్నేహభావాలు పెంపొందుతాయని, సెల్ ఫోన్ లాంటి మహమ్మారి సోకకుండా,చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా ఉండాలంటూ సూచించారు.

అనంతరం క్రీడాకారులకు ఆట దుస్తులు, షేటిల్ బ్యాట్మెంటన్ రాకెట్స్, వాలీబాల్స్, కోన్స్, స్కిప్పింగ్ రోస్, వాటర్ బాటిల్స్, హ్యాండ్ గ్రిప్స్, మొదలగు ఆట వస్తువులను చైర్మన్, వైస్ చైర్మన్ వార్డ్ కౌన్సిలర్లు చేతుల మీదుగా క్రీడాకారులకు పంపిణీ చేయనైనది.

ఈ పంపిణీ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, పేర్ల యమున జంపన్న, నరుకుటి గజానందు, మాధవి అనిల్, పి.డి ప్రవీణ్ కుమార్ రెడ్డి, కోచ్ లు బిక్షపతి, భాస్కర్, మురళీకృష్ణ, మధు, క్రీడాకారులు , తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com